జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 21 | మార్చి | 2026 ◆ పేజీలు : 5




## నియోజకవర్గ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు ... ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మార్చి20(ప్రజా జ్యోతి)**ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండగ శనివారం కావడంతో, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలోని నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం సోదరీ,సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 రోజులు ఉపవాస దీక్షలు చేసి,31 వ రోజు రంజాన్ పండుగ జరుపుకోవడం కుటుంబ సభ్యులంతా

మిగతా 2 లో...






## ఇంద్ర నగర్ లో ముస్తాబవుతున్న సీతారామచంద్రస్వామి దేవాలయం

### ఇంద్రానగర్ 'పర్ణశాల'

- మార్చి 19 నుండి ఏప్రిల్ 27 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు
- రంగులతో అలంకరిస్తున్న ఆలయం
- తాటాకు పందిళ్లతో ఆధ్యాత్మిక శోభ
- భక్తులకు అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు
- కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలోని ఆధ్యాత్మిక కేంద్రం, ఇంద్రానగర్ పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. లోక కళ్యాణార్థం నిర్వహించే సీతారాముల కల్యాణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ,స్థానిక ప్రజాప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.రంగుల హరివిల్లుగా ఆలయం – తాటాకు పందిళ్ల సందడివార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయానికి రంగులు వేసే పనులు చురుగ్గా సాగుతున్నాయి.స్వామివారి గర్భాలయం నుండి ముఖమండపం వరకు విద్యుత్ దీపాలు, రంగు రంగుల పెయింటింగ్స్ తో ముస్తాబు చేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ పద్ధతిలో తాటాకు తాటాకు పందులు వేసి, ఆలయ ప్రాంగణం మొత్తం కలర్ లట్లతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశారు.ఈ ఏడాది ఉగాది పండగను పురస్కరించుకుని మార్చి 19 నుండి మార్చి 26వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఉదయం 5:00 గంటల నుండి ఆరు గంటల వరకు నిత్య అర్చనలు, అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు అర్చకలు నారాయణ కృష్ణ కిషోర్ పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా జరుగుతాయి. సాయంత్రం 7:00 గంటల నుండి: భక్తులను

మిగతా 2 లో...

## తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- తెలంగాణ పబ్లిక్ స్కూల్ లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌళిక వసతులు

మిగతా 2 లో...

## పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని శుక్రవారం నగరంలోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వహకులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రత్యేక ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని

మిగతా 2 లో...

## అక్రమంగా నిలువచేసిన 39 ఎల్పిజి సిలిండర్ స్వాధీనం

- సివిల్ సప్లై అధికారి
- 6ఎ కేసులు నమోదు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా సివిల్ సప్లయ్ అధికారి సిబ్బందితో కలిసి అక్రమ ఎల్పిజి సిలిండర్ల నిల్వపై మూడు వేర్వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 39 ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకోవడమైనది. ఇట్టి అక్రమ నిల్వకు పాల్పడిన వారీపై 6ఎ కేసులు నమోదు చేయ బడ్డాయి. ర ఘునాథ పాలెం మీసేవా కేంద్రంలో తనిఖీ సందర్భంగా అక్రమంగా నిల్వ చేసిన 32 ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకోబడ్డాయి. మీసేవా ఆపరేటర్ అయిన జంగాల దుర్గారావు మీద అవశ్యక వస్తువుల చట్టం(ఈసీ,యాక్ట్)

మిగతా 2 లో...

## ఇంద్ర నగర్ లో ముస్తాబవుతున్న సీతారామచంద్రస్వామి దేవాలయం ఇంద్రానగర్ 'పర్ణశాల'





(మొదటి పేజీ తరువాయి...)

అలరించేందుకు ఆధ్యాత్మిక ప్రవచనాలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.భారీగా తరలిరానున్న భక్తులు – అధికారుల పర్యవేక్షణగత ఏడాది కంటే ఈసారి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉండటంతో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, అకౌంటెంట్ ఆంజనేయవరప్రసాద్ , దేవాలయ శాఖ కార్య నిర్వహణ అధికారి వనం వెంకట నరసింహారావు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు తాగునీరు, ప్రసాదం, దర్శన క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు మాట్లాడుతూ, "ఇంద్రానగర్ పర్ణశాల ఆలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉంది.స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి" అని కోరారు.

## నియోజకవర్గ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు ... ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

కొత్త బట్టలు ధరించి,పిండి వంటలు తయారు చేసుకొని, అందరూ ఒక దగ్గరకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు ఈద్గా జరుపుకొని,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నారు కాబట్టి, నిరుపేదలకు సైతం సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి ముస్లిం పండగ సందర్భంగా సంతోషంగా ఉండాలని, వారి నిర్ణయం అమోఘమైనదని రంజాన్ సందర్భంగా అల్లా దయవల్ల సుఖ సంతోషాలతో, వర్ధిల్లాలని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్

(మొదటి పేజీ తరువాయి...)

ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్లు భానుప్రకాష్,సత్యనారాయణ,రాజిరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువచేసిన 39 ఎల్పిజి సిలిండర్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

కింద 6Aకేసు నమోదు చేయబడింది.ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ లో గల భవాని బిర్యాని హోటల్ లో నిర్వహించిన తనిఖీలో వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న 3 గృహ వినియోగ సిలిండర్లను ఉపయోగించిన నేరానికి 6ఎ కేసు నమోదు చేయబడింది.రఘునాథపాలెంలోని సితారా హోటల్ లో తనిఖీ జరిపి అక్రమంగా నిల్వ చేసిన 4 ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకోబడ్డాయి. హోటల్ నిర్వాహకుడిపై 6ఎ కేసు నమోదు చేయబడింది. ఎల్.పి.జి వినియోగదారులకు తెలియజేయవలసినదేమిటంటే, గృహ అవసరాల కొరకు మాత్రమే సరఫరా అయ్యే ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడుకోవడం చట్టవిరుద్ధం. అలాంటి అక్రమ కార్యకలాపాలను గమనించిన వారు వెంటనే డి సి ఎస్ ఓ కార్యాలయానికి సమాచారం అందించవలసిందిగా కోరుతున్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు. 9 పాఠశాలల లేఔట్ లను పరిశీలించి జి+1 పద్ధతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయని, నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు.పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని, ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు.సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ★జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోర్ట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఔట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ,సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి రథసారథుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- **మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**



**మధిర, ప్రజా జ్యోతి** ప్రజల కలలను సాకారం చేసే దిశగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఖమ్మం జిల్లాలో మధిర రోడ్లకు మహర్దశ పట్టింది అని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.ఖమ్మం జిల్లాలో మధిర,బోనకల్,ఎర్రుపాలెం,వైరా మండలాల్లో ఐదు ప్రధాన రహదారులు (ఫోర్ లైన్)విస్తీరణకు ప్రభుత్వం రూ.594 కోట్ల భారీ నిధులు మంజూరు చేయడంతో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లందులపాడులో భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత రామనాథం మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సమయంలో రోడ్ల దుస్థితిని చూసి ఇలాంటి రోడ్లలోనా నా ప్రజలు నడిచేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అద్దం లాంటి రోడ్లతో పట్టణాలు,పల్లెలు కళకళలాడనున్నాయి అని ప్రజలకు మాటిచ్చారని అన్నారు.అభివృద్ధి రథ సారథుడు ప్రజలకు ఇచ్చిన మాటతోనే పట్టణ గ్రామాల రహదారుల రూపురేఖలు ఆరబోతున్నాయని అన్నారు.డిప్యూటీ సీఎం నో పాలిటిక్స్ ఓన్లీ అభివృద్ధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,సామినేని రామనాథం,మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ చావా సత్యనారాయణ,కోట డేవిడ్,రాధా కుమార్,వాసిరెడ్డి నాగేశ్వరావు,స్వామి, చేకూరి శేఖర్ బాబు,గోపీనాథ్,గద్దల కృష్ణ, కట గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేదలకు ఒక వరం

- **ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** రాష్ట్రంలో పేదలకు వరంలా ఉప ముఖ్య మంత్రి భట్టివిక్రమార్క మల్లు గారు బడ్జెట్ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రకటించి సంచలనం సృష్టించారనీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేవేనడి సుధాకర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు భూమి ఉన్నరైతులకు బీమా అమలవుతోంది. పేదలు చనిపోతే అంతిమ ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. పేద కూలీలు, మధ్య తరగతి కుటుంబాల్లో కుటుంబ పెద్ద మృతి చెందితే ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడాల్సి వస్తుండగా, ఆ కుటుంబంలో పిల్లల చదువులు మధ్యలో ఆపాల్సిన పరిస్థితి ఉంది. దీంతో పేదల స్థితిగతులపై అంచనా వేసిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు గారు, మంత్రి వర్గం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రకటించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం ప్రకటించటంతో రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాల్లో వెలుగు నిపింది. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారనీ ఆయన అన్నారు

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా శీలం బ్రహ్మారెడ్డి



**కల్లూరు మార్చి 20 : ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన బట్టి విక్రమార్కకు నమ్మిన బంటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తులపల్లి గ్రామానికి చెందిన శీలం బ్రహ్మారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసినందుకు గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తన పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నాయకుల మార్గదర్శకత్వంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులు రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి

**నేలకొండపల్లి, మార్చి 20 ప్రజా జ్యోతి:** అర్హులైన మండల రైతులు రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎం. రాధ కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమెమాట్లాడుతూ.. మండలంలో ఫిబ్రవరి 28 వ తేదీ నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన 585 రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపినారు. గతంలో రైతు భరోసా నిధులు పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. కొత్తగా పట్టా




పాస్ బుక్ పొందిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సైన్ ఆన్లైన్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ మరియు దరఖాస్తు ఫారం కి జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేయడానికి ఈనెల 25న చివరి తేదీ అని తెలిపారు. కావున రైతు సోదర సోదరీమణులు కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు అందరూ దరఖాస్తు అందజేయాలని తెలిపారు.చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎం. రాధ గారు కోరినారు. మన మండలంలో ఫిబ్రవరి 28వ తేదీ నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన 585 రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపినారు. గతంలో రైతు భరోసా నిధులు పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సైన్ ఆన్లైన్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ మరియు దరఖాస్తు ఫారం కి జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేయడానికి ఈనెల 25న చివరి తేదీ అని తెలిపారు. కావున రైతు సోదర సోదరీమణులు కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు అందరూ దరఖాస్తు అందజేయాలని తెలిపారు.

## సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక రైళ్ళను నడపాలి

- సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి.

**కారేపల్లి, మార్చి 20, ప్రజా జ్యోతి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో ఈనెల 27వ తేదీన ఎంతో కనుల పండగగా భక్తిశ్రద్ధల తో జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని సింగరేణి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు.ప్రతిఏటా భద్రాద్రి సీతారాములవారి కళ్యా ణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడం కూడా ఆనవాయితీగా వస్తుంది.అంతే కాకుండా సీతారామ కళ్యాణం జరిగిన మరుసటి రోజు శ్రీరామచంద్రుడికి కన్నుల పండుగగా పట్టాభిషేక మహోత్సవం జరుగుతుండగా ఈ పట్టాభిషేకానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా హాజరవుతారు.ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ సీతారామ కళ్యాణం, శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారు.భద్రాచలం పట్టణానికి సమీపంలో కొత్తగూడెం కేంద్రంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఉండగా ఈ స్టేషన్ వరకు రైళ్లను నడిపితే భక్తులకు ఎంతో ఉపయోగ్పడుతుండగా ఈ మహోత్సవాలకు ప్రత్యేకంగా రైళ్ళను నడపాల్సిన రైల్వే శాఖ స్పందించకపోవడం శోచనీయం అని ఆయన పేర్కొన్నారు.దీనితో ఈ వేడుకలకు హాజరయ్యే లక్షలాదిమంది భక్తులు రోడ్డు మార్గంగానే భద్రాచలం చేరుకుంటారు.ఈ సంవత్సరం అయినా రైల్వే అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి భద్రాచలంలో ఈనెల 27వ తేదీన జరిగే శ్రీరామనవమి, 28వ తేదీన జరిగే శ్రీరామచంద్రుని పట్టాభిషేక వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని భక్తులు కోరుతున్నారు.సికింద్రాబాద్–భద్రాచలం రోడ్ విశాఖపట్నం–భద్రాచలం రోడ్డు తిరుపతి–భద్రాచలం రోడ్డు బల్లార్షా–భద్రాచలం రోడ్డు మధ్య వ యా డోర్నకల్ జంక్షన్ కారేపల్లి జంక్షన్ ల మీదుగా ఈ వారం రోజులపాటు ప్రత్యేక రైళ్ళను నడిపితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు.



## ప్రారంభమైన కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు

- రావుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ కాకతీయ స్కూల్స్ ఇల్లందు వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం



**కారేపల్లి,మార్చి 20, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని శ్రీ కోటమైసమ్మ తల్లి దేవాలయంలో పవిత్ర బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు,ఈఓ కె.వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి మూడు రోజులు ఆదివారం వరకు ఘనంగా నిర్వహిస్తారు.మొదటి రోజైన శుక్రవారంమంగళవాయిద్యాలు,మంగళతోరణములు, మహావిద్యాశుపత హెూమము ఆలయ పూజారి



కొత్తలంక కైలాశర్మ, కొడమంచిలి ఫణి కమార్ నేతృత్వంలో ఘనంగా జరుపగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కాగా గత 13 సంవత్సరాలుగా దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం దాతల సహకారంతోనిర్విఘ్నంగా కొనసాగుతుంది.మొదటి రోజైన శుక్రవారం అన్నప్రసాద కార్యక్రమానికి డాక్టర్ రవి,కల్పన రావుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఇల్లెందు,శ్రీ కాకతీయ స్కూల్స్ ఇల్లందు,శ్రీ దండ రామచందర్ దాతల సహకారంతో నిర్వహించిన మహా అన్నప్రసాద ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ కన్వీనర్ గా తాటిపల్లి సుబ్బారావు,ఆలయ సిబ్బంది పర్సా సాయి,పగడాల మోహన్ కృష్ణ,ఏలుగురు మధుబాబు,సైఫా రాజశేఖర్,గందే సురేష్,చందా చక్రధర్,నూక ఆనందరావు, అరవపల్లి రాధాకృష్ణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడిగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ వారితో పాటుగా ఎర్రుపాలెం మండలానికి చెందిన వారిని జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కంచర్ల వెంకట నరసయ్య ను,కార్యదర్శిగా సగ్గుర్తి వెంకటనారాయణ ను ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యన్నం లక్ష్మీను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలను ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ఎర్రుపాలెం మండలం ప్రజల తరఫున వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రైతులు పాడి పరిశ్రమతో అభివృద్ధి సాధించాలి



**నేలకొండపల్లి, మార్చి 20 ప్రజా జ్యోతి:** రైతులు పాడి పరిశ్రమతో అభివృద్ధి సాధించాలని పశుసంవర్ధక శాఖ ఖమ్మం డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ రమణి సూచించారు. మండలంలోని తిరుమలాపురం పంచాయతీ లో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ను సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి రైతు పశువులకు టీకాలు వేయించాలని సూచించారు పశువుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని సూచించారు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులు పాడి పరిశ్రమ తో అభివృద్ధి సాధిస్తారని సూచించారు. పశుసంపదన కాపాడేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏడి శ్రీనివాసరావు, చెరువు మాదారం వైద్యాధికారి డాక్టర్ సాహిత్య, సర్పంచ్ కమదన ప్రవీణ్ ,గోపాల మిత్రులు ఎడవల్లి నరసింహారావు, బోయపాటి నారాయణ, నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**నేలకొండపల్లి, మార్చి 20 ప్రజా జ్యోతి :** గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన ,నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన భూక్య భిక్షాలు కు తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ సీఎం సహాయనిధి చెక్కును అందించారు..గురువారం గ్రామం లోని బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తు త పరిస్థితులు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి పరిహారం మరింత పెంచాలని కోరారు బాధితులు దరఖాస్తు చేసుకున్నంత ఇవ్వడం లేదని దాని వలన బాధితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు కావున ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నీ పెంచాల్సిన అవసరం ఉందని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం




**కారేపల్లి, మార్చి 20, ప్రజా జ్యోతి:** ప్రపంచ పిచ్చుకల దినోత్సవం శుక్రవారం మార్చి 20 పురస్కరించుకుని కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ ఏడాది "పిచ్చుకలకు అనుకూలమైన నగరాలు, సమాజాలను సృష్టించడం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ..ప్రస్తుతం అంతరించిపోతున్న పక్షి జాతులలో పిచ్చుకలు ప్రధానమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకల పాత్ర కీలకమని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తు చేశారు. పిచ్చుకలను కాపాడుకోవడం ద్వారానే మనం పర్యావరణాన్ని, భావితరాల మనుగడను కాపాడుకోగలమని తెలిపారు.వేసవి కాలం దృష్ట్యా పిచ్చుకల దాహాన్ని, ఆకలిని తీర్చడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి బయట, డాబాల పైన చిన్న పాత్రలలో నీటిని, చిరుధాన్యాలను ఉంచాలని అటవీ శాఖ కోరుతోంది. మన చుట్టూ ఉన్న పిచ్చుకలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా వాటి జీవనానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎపాఫ్రోడిటస్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి చక్రవర్తి, పి. కిషోర్ కుమార్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉష,పద్మ ,సైదా ,గాంధీ , పుష్పలత ,నాగరాజు, శ్రీకాంత్, రమేష్ , చందర్ , సిద్ధ రావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పిల్లలు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి

- సూపర్వైజర్ ఎం రమణ



**కారేపల్లి, మార్చి 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు సెక్టారు పరిధిలోని ఈట్యా తండా అంగన్వాడి కేంద్రంలో తల్లుల, పిల్లలు, గర్భిణీ స్త్రీలతో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. రమణ ఆధ్వర్యంలో జైత్రం తండా సర్పంచ్ మూడు జయంతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో గర్భిణీలు, బాలింతలు, మూడు నుంచి ఏడు సంవత్సరాల వయసు గల పిల్లలు,పిల్లల తల్లిదండ్రులు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సదస్సులో సూపర్వైజర్,సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఆహారం ఆకుకూరలు, పోషకాహారం, పాలు, గుడ్లు,పండ్లు మొదలగునవి తీసుకోవాలి, గర్భిణీ బాలింతలు ఆరోగ్యలక్ష్మి భోజనము అంగన్వాడి సెంటర్ లోనే చేయాలి, క్యాల్షియం టాబ్లెట్లు అంగన్వాడి సెంటర్లోనే వేసుకోవాలని, తక్కువ బరువు ఉన్న ఆరు నెలలు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సూపర్వైజరీ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుంది. అలాగే వారికి పల్లె దవాఖానాలో డాక్టర్ గారికి చూపించి పరీక్షలు నిర్వహించి సూపర్వైజరీ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుంది. అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు ఉన్నట్లయితే వారికి ఆకలి పరీక్ష నిర్వహించి ఎన్ ఆర్ సి కి పంపించాలని ఈ అవకాశాన్ని తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలోవార్డు మెంబర్ అజ్మీర చింటూ, సెక్రటరీ బి. వెంకట సింగ్, అంగన్వాడి టీచర్ భూక్య నగ్మా, భూక్య శారదా,బిందు, వంగాల శ్రీలక్ష్మి స్కూల్ టీచర్లు గుగులోతు నీల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ఏర్పాట్లను పరిశీలించిన సిఐ శ్రీహరి,కమల్



**సత్తుపల్లి మార్చి20(ప్రజా జ్యోతి)**రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా శనివారం జరగనున్న,రంజాన్ వేడుకలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని, పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఈద్గా పరిసరాలను పరిశీలించారు. సీఐతో పాటు కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా కూడా పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ,ట్రాఫిక్ అంతరాయం లేకుండా నమాజ్ కు వచ్చే ప్రజలకు చూడాలని, ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, వేడి తగలకుండా ఉండేందుకు టెంట్లు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయతో సహకరించి ముస్లిం ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారిని కోరినారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ నాయబ్ రసూల్, కమిటీ పెద్దలు ఉన్నారు.

## వెంకటలక్ష్మి మృతికి మట్టా నివాళి



**సత్తుపల్లి మార్చి20(ప్రజా జ్యోతి)**పట్టణ శివారు లోని వెంగళరావు నగర్ కాలనీ రోడ్ నెంబర్ 10 లో నివసిస్తున్న బత్తిని వెంకటలక్ష్మి అనారోగ్యంతో మరణించారు. ఆమె మరణం వార్త తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వగ్రహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో 14వ వార్డు కౌన్సిలర్ మట్టా దేవ జ్యోతి, కమల్ పాషా, గాదె చెన్నారావు, భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## చింతకాని మండలంలోమొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చింతకాని మార్చి 20ప్రజా జ్యోతి** చింతకాని పిఎసిఎస్ కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాల్గొని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులుపండించిన మొక్కజొన్నను బాగా ఎండబెట్టి, తేమ శాతం నియమాలకు అనుగుణంగా ఉండేలా తీసుకురావాలని సూచించారు. అలాగే సరైన మద్దతు ధర రైతులకు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి విక్రయించడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులు ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా, మధ్య దళారులకు అవకాశం లేకుండా ముందస్తుగా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో రైతుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిలారి మనోహర్ బాబు, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి ఎ ఎమ్ సి డైరెక్టర్ ఎస్.కె. కాసిం, మండల వ్యవసాయ అధికారి మానస, ఆర్ఐ జగదీష్, నాయకులు మదుపల్లి భాస్కర్, రైతు సంఘం నాయకులు కోలేటి నాగేశ్వరరావు బృందం, దేవాలయ కమిటీ చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు మరియు పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

- ఎంఈఓ చలపతిరావు



**నేలకొండపల్లి, మార్చి 20 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనేక సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని కావున విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామంలోని బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ మాట్లాడుతూ.. ప్రవేట్ పాఠశాలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక రాణి మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచినీటి సదుపాయాన్ని పాఠశాలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్నారని సర్పంచ్ అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయుడు వెంగళరావు, దశావతీ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం ముస్లిం ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు... మధుబాబు



**సత్తుపల్లి మార్చి20(ప్రజా జ్యోతి)**ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా, గంగారం అభివృద్ధి ప్రదాత,మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకట్రామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు గంగారం గ్రామ అభివృద్ధి కోరే యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) శనివారం జరగబోవు రంజాన్ పండుగ సందర్భంగా, ముస్లిం ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగను,ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, 30 రోజులు ఉపవాసం ఉండి, 31వ రోజు ప్రార్ధనలు జరుపుకొని, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, నియమ, నిబద్ధతలతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రార్ధనలు జరుపుకోవాలని, మనస్ఫూర్తిగా కోరినారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సుఖంగా,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం ప్రతిఇంట సంతోషం వర్ధిల్లాలని,ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని, మనస్ఫూర్తిగా వేడుకున్నారు.

## పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

- చైర్ పర్సన్ రెహనా కమల్



**సత్తుపల్లి మార్చి20(ప్రజా జ్యోతి)**ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ శనివారం జరగబోవు రంజాన్ పండుగ సందర్భంగా, ముస్లిం ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, 30 రోజులు ఉపవాసం ఉండి, 31వ రోజు ప్రార్ధనలు జరుపుకొని, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, నియమ, నిబద్ధతలతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రార్ధనలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరినారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సుఖంగా, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా రామారావు ఎన్నిక అభినందనీయం

- సూర్యదేవర కోటేశ్వరరావు



**మధిర ప్రజా జ్యోతి** కాం గ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మధిర మం డలంలోని కృష్టాపురం గ్రామానికి చెందిన ఆ గ్రామం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఎన్నికయ్యారు.రామారావు పార్టీలో నూతన పదవి పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు రామారావుకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మీ కష్టానికి,పార్టీకి మీరు అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కల్పించారని అన్నారు.ఈ బాధ్యతతో ప్రజలకు మరింత సేవ చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

# ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చొరవతో ఖమ్మం రహదారులకు మహర్దశ!



- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా వాసుల దశాబ్దాల కల నెరవేరబోతోంది. జిల్లా రవాణా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది.మారుమూల గ్రామాల నుంచి పట్టణాలకు మహర్దశ కల్పిస్తూ, జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసాధారణ చొరవ చూపారు. ఆయన పట్టుదలతో జిల్లాలోని ఐదు ప్రధాన రహదారుల విస్తరణకు (జీవో ఎంఎస్ 15 / 16-03-2026)ఏకంగా రూ.594 కోట్ల భారీ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో కీలక మార్గాలను నాలుగు వరుసల (ఫోర్ లేన్) రహదారులుగా అభివృద్ధి చేయనున్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే జిల్లా అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM)పద్ధతిలో ఈ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో ఆయన పాత్ర కీలకం. ఈ రహదారుల వల్లగ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు సౌకర్యవంతమైన రాకపోకలను కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ రహదారుల విస్తరణను ప్రభుత్వం చేపడుతోంది. ఈ రదారుల విస్తరణ వల్ల ఖమ్మం, వైరా, మధిర నియోజకవర్గంలో కనెక్టివిటీ పెరగండతో పాటు స్థానికంగా ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుంది. రవాణా ఖర్చులు తగ్గడంతో రైతులు, వ్యాపారులకు ప్రయోజనం చేకూరనుంది.

**రహదారులు విస్తరణ**

వైరా నుండి జగ్గయ్యపేట వరకు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని కలుపుతూ నాలుగు వరుసల రహదారిగా విస్తరణజగ్గయ్యపేట, బోనకల్ రావినూతల, ముజఫర్ నగర్, జానకీపురం, పెద్దబీరవల్లి, పాలడుగు, సీతానగరం, గొల్లపూడి, రెబ్బవరం, తాటిపూడి, జింకల తాండా. సోమవరం మీదుగా వైరా వరకు. ఈ రహదారి మొత్తం 25.2 కిలోమీటర్ల రహదారి విస్తర ణకు రూ.151.20 కోట్ల నిధుల మంజూరుమధిర నుంచి తూటికుంట్ల వరకు నాలుగు వరుసల రహదారిగా విస్తరణ. మధిర, జిలుగుమాడు, ఆ త్కూరు, కిష్టాపురం, సిరిపురం, కల కోట, బ్రాహ్మణపల్లి మీదుగా తూటికుంట్ల వరకు విస్తరణ. ఈ రహదారి మొత్తం 13.50 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ. 81 కోట్ల నిధుల మంజూరు. మధిర నుంచి ఎర్రుపాలెం వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. మధిర, ఎల్లెందుల పాడు, దెందుకూరు, మీనవోలు మీదు గా ఎర్రుపాలెం వరకు నాలుగు వరుస ల రహదారి విస్తరణ. ఈ రహదారి మొత్తం 18.40 కిలోమీటర్ల మేర రూ.110.40 కోట్ల నిధులు మంజూరు. ఖమ్మం నుంచి బోనకల్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. ఖమ్మం, కొత్తూరు, దంసలాపురం, గాంధీనగరం, రామకృష్ణాపురం, పందిళ్లపల్లి, జగన్నాథపురం, నాగులవంచ, ముష్టికుంట్ల మీదుగా బోనకల్ వరకు రహదారి విస్తరణ. మొత్తంగా 28.03 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ.157.23 కోట్ల నిధుల మంజూరు.. బోనకల్-ఆళ్లపాడు, రాయన్నపేట-వంగవీడు వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. బోనకల్, ఆళ్లపాడు, రాయన్న పేట మీదుగా వంగవీడు వరకు రహదారి విస్తరణ. మొత్తంగా 15.72 కిలోమీటర్ల మేర రహదారికి విస్తరణకు రూ.94.32 కోట్ల నిధుల మంజూరు అయ్యాయి. అని బండారు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు బండారు నరసింహారావు తెలియజేశారు

## లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు చేయు ఐకెపి సిబ్బంది నీ మార్చాలి



**కల్లూరు మార్చి 20 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ కేంద్రం లక్ష్మీపురం గ్రామం ధాన్యం కొనుగోలు చేసే ఐకెపి సిబ్బందిని ఈ యాసంగి సీజన్ నుండి మార్చాలని లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రవీంద్రబాబు, ఉప సర్పంచ్ భూక్య కృష్ణ డిమాండ్ చేశారు, లక్ష్మీపురంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఐకెపి సభ్యురాలు వేము లూర్దు లక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు చేస్తోందని, యాసంగి సీజన్ నుండి వేములూర్దు, ఐ కె పి సి సి రాజ్యలక్ష్మి కి, బాధ్యతలు ఇవ్వకుండా వేరే సభ్యులకు ఇవ్వాలని గ్రామస్తులు ఐకెపి సెంటర్ పై ఆడిటింగ్ చేయాలని ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా ప్రభుత్వ పథకాలు గ్రామస్తులకు తెలియపరచడం లేదని శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధాన్యం కొనుగోలు కు సంబంధించి ఐకెపి సంఘం నుండి సభ్యులను మార్చాల్సి ఉన్నప్పటికీ ఐకెపి అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఈ విషయం పై మార్చి 16వ తేదీన గ్రామసభ నిర్వహించగా ధాన్యం కొనుగోలు సంబంధించి గ్రామసభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఐకెపి బాధ్యులు సరైన సమాధానం ఇవ్వలేకపోయారని సర్పంచి భూక్య రవీంద్ర బాబు స్పష్టం చేశారు. వేము లూర్దు అనే మహిళను గ్రామ దీపిక విధులు నిర్వహిస్తూనే ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. సత్వరమే ధాన్యం కొనుగోలు బాధ్యతలు నుండి వేము లుర్దును తప్పించాలని ఐకెపి ఎపిఎం, ఉన్నతాధికాలను లక్ష్మీపురం గ్రామస్తులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కనమత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ధర్మ బిక్యా, గుగులోతు రాంబాబు, బానోతు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చీటీపాటల నిర్వాహకుని పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఏర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల వ్యాపారి కొర్లకంటి రామచందర్రావు చిట్టీ పాటలు నిర్వహిస్తూ తాము కట్టిన డబ్బులు ఇవ్వకుండా తమను మోసం చేశాడని బాధితులు శుక్రవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.జమలాపురం గ్రామానికి చెందిన చిట్టీ పాటల నిర్వాహకుడు కొర్ల కంటి రామచంద్రారావు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో చీటీ పాటలు నిర్వహిస్తున్నారని గత కొన్ని నెలలుగా చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. జమలాపురం చుట్టుప్రక్కల గ్రామాల సుమారు 90 మంది వ్యక్తుల ద్వారా సుమారు మూడు కోట్లు పైగా నగదు తీసుకొని వారికి అందుబాటులో లేకుండా పారిపోయాడని వెంటనే రామచంద్రరావు ఆచూకీ కనిపెట్టి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.ఇప్పటికే రామచంద్రరావు ఖమ్మం ఐపి డిక్లరేషన్ చేశాడని బాధితులు ఆరోపించారు. ఎలాగైనా అతని పేరుతో జమలాపూర్ లో ఉన్న వెంకటేశ్వర మినీ ఫంక్షన్ హాల్ ని రికవరీ చేసి తమకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.బాధితుల పక్షాన గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి ఉపసర్పంచ్ చెట్టు పార్వతి బాధితులకు మద్దతుగా నిలిచారు

## ముస్లిం సోదర,సోదరీమనులకు రంజాన్ శుభాకాంక్షలు

- శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రంజాన్ పండగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ అంటే ఉపవాసాలు, దైవారాధన, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కర్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించడం అని అన్నారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ సామరస్యానికి,సుహృద్భవానికి, సర్వమానవ సమన్వత్వానికి కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని అన్నారు."అల్లాహ్ ఆశీర్వాదాలు మీపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.అదే విధంగా ఈరోజు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజక బడ్జెట్ అని అన్ని వర్గాల ప్రజల అవసరాలు తీర్చే బడ్జెట్ అని అన్నారు. ఆర్థిక వ్యవస్థ పునర్జీవానికి పునాది వేసిందని,రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడం పై దృష్టి సారించారని,డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని,విద్య,వైద్యం,వ్యవసాయ,ఇందిరమ్మ ఇండ్లు, ఆరు గ్యారంటీల అమలుకు పెద్దపీట వేశారని, ఎస్సీ, ఎస్టీ, బిసి ల సంక్షేమానికి కేటాయించారని అదే విధంగా పేద ప్రజలకు అండగా ఉండే విధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా రూపు దిద్దారని ఉద్ఘాటించారు.

## రైతులకు వ్యవసాయ యాంత్రిక ఆధునిక పరికరాల పంపిణీ



**కల్లూరు మార్చి 20: ప్రజా జ్యోతి** తెలంగాణలో సన్న చిన్న కారు మహిళా రైతులకు మేలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించింది. మహిళా రైతులకు 50% ఇతర రైతులకు 40 శాతం రాయితీతో ఈ పథకం ద్వారా కల్లూరు వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం 14 లక్షల 70 వేల రూపాయల 19 రోటవేటర్లు, 11 కల్టివేటర్స్, 21 తైవాన్ స్పెయర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా రైతులకు 50 శాతం మరియు యాంత్రిక పరికరాలతో చిన్న సన్న కారు రైతులకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తహశీల్దార్ పులి సాంబశివుడు, మున్సిపల్ కమిషనర్, ఏవో రూప, ఏఈఓ లు, సిబ్బంది, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ డి. మోహన్ నాయక్, గ్రామ సర్పంచులు, దేవవరపు నాగమణి, భూక్య రవీంద్ర నాయక్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దారా రంగా, కాటేపల్లి కిరణ్, దామల రాజు, సురేషు, వి. దినకర్ ఎం. రవి, సత్యనారాయణ రావు, పోట్రు అర్జున్ రావు, పరిమి భరత్, ఖమ్మంపాటి వీరస్వామి, పొన్నూరు వెంకటేశ్వర్లు, కల్లూరు మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 వేల నగదు పోగొట్టుకున్న వృద్ధురాలు

- తక్షణమే స్పందించిన బ్లూకోట్ పోలీసులు
- పోగొట్టుకున్న నగదును తిరిగి అప్పగించిన సీఐ దోమల రమేష్

**మధిర ప్రజా జ్యోతి** ఎస్సీ కాలనీకి చెందిన దారమల్ల కనకమ్మ(70)శుక్రవారం ఉదయం పట్టణంలోని ఆకృతి వస్త్ర దుకాణం సమీపంలోని ఓ కొట్టు వద్ద టీ తాగేందుకు వెళ్లి తిరిగి వెళ్ళిపోయింది. తను వెంట తీసుకొచ్చుకున్న రూ.25వేల నగదు పోగొట్టుకుంది. ఈ విషయాన్ని గుర్తించి టీ షాపు వద్ద కు వచ్చి విచారించినప్పటికి డబ్బులు దొరకలేదు. దీంతో మధిర పట్టణ సిఐ దోమల రమేష్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన బ్లూకోట్ సిబ్బంది బాణావత్ కొండ, హోంగార్డ్ మధు తక్షణమే స్పందించి సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా వృద్ధురాలు పోగొట్టుకున్న నగదు రోడ్డుపై పడి ఉండగా తీసుకున్న వ్యక్తిని గుర్తించి సదరు నగదును తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో వృద్ధురాలు కనకమ్మకు సీఐ దోమల రమేష్ఎస్సై నవిత బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కొండ హోంగార్డ్ మధు లతో కలిసి అప్పగించారు. తక్షణమే స్పందించి రికవరీ చేసిన కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు.

